ఆంధ్రపత్రిక

ఆదివారం అక్టోబరు 23, 1949

సారస్వతానుబంధము

కథానిక:

మానవుడు జయించాడు

చావు అంటే చాలామంది భయపడతారు ఎందుకూ-చచ్చిపోవడమంటే పువ్వుల్లాంటి తమ కోరికలని అనుభవించడాన్ని పోగొట్టుకోవడంగనుక. ఎలాంటి చావర్నైనా చావు దప్పదంటారు మన పెద్దలు. కానీ ఇందులో ఓ తమాషా - కొందరు చావంటే అసలు భయపడనే భయపడరు పైగా కోరి తెచ్చుకుంటారు. ఇంకోరకం మనుష్యులుకూడా వున్నారు వీళ్లు సంతోషంగా చావుతో పోరాడి మృత్యువుని జయించి యీభూమి, ఆకాశం, నక్షత్రాలూ, సూర్య చంద్రులూ వున్నంతకాలం చెక్కు చెదరకుండా వుండిపోతారు—ఈ కథ చూడండి!

ఒకసారి మనిషి చచ్చిపోయాడు. అతడు ముసలివాడుకాదుకూడా-చక్కగా వుంజేపడుచువాడు-పువ్వులాంటి ఆయువు పడుపోతే పువ్వురాలిపోయిన సొక్కలా ఆతని కుటుంబంవాళ్లు ఏడుస్తోంటే, తనకో కొత్త పువ్వు దొరికిందని మృత్యుదేవత పంతోషంతో అతణ్ణి తన యింటికి తీసుకుపోతున్నాడు. అలా మృత్యువు తన ఇంటికి వెళుకుంటే దారిలో ఒకనది అడ్డంవచ్చింది. మనుష్యులు ఆవదిని దాటే లేరు. కాని పెద్ద కీరీరంగలవారు గ్రగనక మృత్యుదేవత లేలికగా నడిచిపోయాడు ఆ నదిలోంచి. పోతూపోతూ తనచేస్తో పురిచెడు నీళ్లుపుచ్చుకొన్నాడు అతనికి తెలియకుండానే చేతిలో పువ్వు ఆనదిలోని స్నానం చేసింది నీళ్లతో చేతిలోవుంజే పువ్వుని చూడగానే మృత్యువుకి ప్రాణం చివుక్కుమంది. నది అవతలి గట్టుమీద నుంచి పెద్దపెద్ద అడుగులేసుకుంటూ పోతున్నాడు ఇంటికి ఆదేవత.

అలా పోతూవున్న మృత్యువుకి ఎప్పుడూ తట్టని ఓ చిత్రమైన ఊహతట్టింది ఆ పువ్వుని మనిషినిచేస్తే ,ఎలావుంటాడో? అనిపించిందది అతనికి. ఆత డలా అనుకోగానే పువ్వు నవయావనుడుగా మారిపోయాడు మృత్యువుకంజె ఎంత పాతకమైనా అనుద్దువచ్చే యువకుణ్ణి చూడగానే నీళ్లల్లా జలజలలాడింది నాచల్లని చేతులు ఆ చిన్నవాడిమీద వేయడానికి తన కెంత నిర్దయగలిగిందా అనుకొన్నాడు యువకుడు మృత్యువుని ఆ పాదమస్తకం ఒక్క సారి చూశాడు. ఆభయంకరాకారం చూడలేక తటాలున కళ్లు మూసుకొన్నాడు. కళ్లు తెరచేసరికి మృత్యుదేవత ఎదుట లేడు. ఒక ముసలివాడు ఎదుటవున్నాడు. ఒళ్లంతా ముడతలు,పండిపోయినతలవ్రు,నవ్వుతూ తాతలావున్నాడు మృత్యువు తనవంచూసి యువకుడుభయపడ్డాడని మృత్యువు అలా మారిపోయాడు

"ఎవరునువ్వు?" అన్నాడు యువకుడు. 'నేనే-నీతాతను - మృత్యుదేవతను చెదరిపోతావెందుకో' అన్నాడు మృత్యువు యువకుడికిప్పుడు తనెవరో తెలీదు పేరు, వూరు, బ్రతుకు అన్నీ మఱచిపోయాడు. 'నదిలో ఎందుకు పువ్వును ముంచావా?' అనుకొన్నాడు తాతజాలిగామల్లీ 'తాతా నే నెవరినీ?' అన్నాడు యువకుడు జవజవలాడుతూ, ఆస్వరందీనంగావుంది అంత వయసులోవున్నా మతిలేని వాడిలా వున్నాడు ఆ యువకుడిదొంతు వినగానే తాతకి హృదయం జాలితో నీరైపోయింది 'నువ్వో మనిషివి నిన్ను మాయింటికి తీసుకుపోతున్నా'అన్నాడు దేవత. 'అవును మనిషినే ఇక్కడికెలావచ్చానూ?' అన్నాడు యువకుడు 'రాచెబుతాను' అని అతన్ని తనవెంట రమ్మని తాత చెప్పడం ప్రారంభించాడు! నుప్పు జమిందా

బుద్ధవరపు వేంకటరత్నం బి. ఏ.

రుల యింటిలో పుట్టావు ఎంతో చదువు కొన్నావు కాని ప్రయోజనం లేకపోయింది-సోదరమానవులు, లోకమూ అంటే ఏమిటో గ్రహించలేకపోయావు. స్వార్థంతో దేశాన్ని ముంచిపోయి క్రూరంగా ప్రవర్తించావు. దేశానికి తీరని ద్రోహం చేశావు. ఇక నేను చచ్చిపోనా-శాశ్వతంగా సుఖాలతో ఇలానే ఉంటాను అనుకొని మురిసిపోయావు పరాయివాళ్లు దేశాన్ని పాలిస్తూ ప్రజలను నానాహింసలు పెడుతోంటే, మాతృదేవి శోకంతో పరితపిస్తోంటే నువ్వు కొంచెమైనా ఆలోచించలేదు-కాలం నీదై లేగా-రోజులుమారుతాయి-దేవుని ఆజ్ఞ అయింది-నాచల్లని చేతులతో నిన్ను కౌగలించుకొని ముద్దు పెట్టుకొన్నా-ఇదిగో, మాయింటి కెడుతున్నాం' అన్నాడు మృత్యువు

తాత అలా చెబుతూంటే యువకుడికి ఎంతో ఆశ్చర్యం కలిగింది. అని అన్నీ అతనికి జరిగిన విషయాలే. ఈతాత ఎప్పుడు చూశాడా అనిపించింది అతనికి-మృత్యువు అనుక్షణమూ మనలను వెంటాడుతూంటాడన్నది నిజమే అన్నమాట అనుకొన్నాడు. అదంతా విన్న తర్వాత 'తాతా! కాళ్లు వొప్పిపెడుతున్నాయి-ఇంక నడవలేను' అన్నాడు. తాత వినిపించుకోకుండా ముందుకు పోతున్నాడు 'అసలు చచ్చిపోయాక బాధలూ,కష్టాలూ వుండవంటారే-మతి పోకేబాధ లెలావస్తున్నాయి?' అన్నాడు గట్టిగా మృత్యువు వెనక్కి తిరిగాడు 'నువ్వు మళ్లీ మనిషిగా అవుదామని కోరుతున్నావు అందుకనే నీకు బాధలు కలుగుతున్నాయి పోనీ మళ్లీ పువ్వుగాచేసి చేతులో పెట్టుకుపోతా ఇంటికి' అన్నాడు తాత. ఆ చిరరిమక్క-వినగానే యువతుడికి వళ్లు ఝల్లుమంది' బాబూ! వద్దు 'అని' తాతా! మానవజన్మ గొప్పది సుమా-అందుకే మళ్లీ నాకు మనిషిగా అవాలని వుంది అన్నాడు యువకుడు. మృత్యువుకి జాలికలిగింది. 'నీకెందుకాకోరిక కలిగిందిరే'అన్నాడు మృత్యువు ప్పటంగా యువకుని ముఖంలోకిచూస్తూ. యువకుడు చెప్పాడు" మానవుడుగా వున్నపుడు నేను శాశ్వతంగా వుండిపోతా ననుకొని గర్వంతో అమూల్యమైన నాజీవితాన్ని నాశనం చేసుకొన్నా. తాతా! నీవిపుడు చెబుతోంటే నేపోగొట్టుకొన్న అమూల్యమైనరత్నం నాకళ్లయెదుట మెరుస్తోన్నట్లయింది. ఆజ్ఞయిస్తే క్రుటిలో అపని పూర్తిచేసుకొని నీముందుకొస్తా" "పరే. నిన్ను మళ్లీ మానవలోకానికి పంపుతా. కానీ నువ్వు మళ్లీ చెనుకటివలె ఒక్క తృణమైనా సంచరిస్తే వెంటనే నిర్దాక్షిణ్యంగా నీ జీవితాన్ని త్రుంచివేస్తా చూడు - నీకే జీవితం శాపంలో పీటిలో అంటూ కొన్ని జీవిత విధానాలను చూపుతున్నాడు మృత్యువు మొదట కొందరు వ్యాధి పీడితులు కనుపించారు యువకుడికి నాకా జీవితంవద్దన్నాడు. మళ్లీ చూస్తే కొందరు పాపకార్యాల్లో, జమిందార్లూ ధనరాసులు లెక్కపెట్టుకొంటున్నారు. ఆబ్రతుకూవద్దన్నాడు. ఈపారి ఒక నిరుపేదవాడు కనుపించాడు. అతడు కార్మికుడు. కుటుంబంతో తినతిండికి, కట్టబట్టకి అలమటిస్తున్నాడు. తనరక్తాన్ని పీల్చేయజమానిని దీనంగా ప్రార్థిస్తున్నాడు చేరెడు నూకలిప్పించమని గంజికాచుకోవడానికి తాతా! నాకీ బ్రతుకు వద్దన్నాడు యువకుడు అలా ఎన్నోదృశ్యాలు ఆ యువకుని ముందు వుంచబడుతున్నాయి. చివరికి వాటిలో ఒకటి అతన్ని ఆకర్షించింది. కొందరు యువకులు జట్టుగా యేర్పడి మాతృదేశ దాస్యవిముక్తికి పురోగమిస్తున్నారు. మృత్యువునిగూడా జయిస్తాం అంటూ రొమ్ము విరుచుకొని పాడుకొంటూ పురోగమిస్తున్నారు 'చూడు తాతా! నిన్నూ జయిస్తారట.' అన్నాడు యువకుడు. మృత్యువు గట్టిగా నవ్వాడు, 'అవును నాచల్లని చేయి తాకితే చాలు తాతా అంతా అలానే అంటారు, మరుక్షణంలో నాచేతిలో కీలుబొమ్మలౌతారు' అన్నాడు, 'నా కా బ్రతుకే కావాలి నేనూ వారిలో ఒక్కడినై పోవాలి' అన్నాడు యువకుడు. తాత మళ్లీ నవ్వాడు. 'పిచ్చివాడా! వాళ్లెవరో తెలుసాకి దేశం కోసం అంటూ సర్వాన్నీ విడచిన ఉన్మాదులు. ఇల్లూ వాకిలీ, భార్యా బిడ్డలూ, సౌఖ్యాలూ అన్నిటినీ త్యజించి భారతమాత విముక్తికి అంటూ నన్ను ఆహ్వానిస్తూంటారు పిచ్చిగా. ఆబ్రతు కెందుకూ నీకు?' అన్నాడు. 'అదేకావాలి. నాకు' అన్నాడుయువకుడు 'సరే నీయిష్టం' అంటూ వికటాట్టహాసంచేస్తూ ఆయువకుణ్ణి వినిరీవేశాడుభూలోకంనై పునఃమృత్యువు, యువకుడు గిరగిరా తిరుగుతూ మళ్లీవాళ్లు మొదట చాటిన నదిలోనే పడిపోయాడు అతని శరీరం మాయమైపోయింది. అంతరవాయువుల్లో ఒక జీవాణువై పోయాడు అతడు

కొన్నాళ్లు గడిచిపోయాయి. కాల గర్భంలో - ఒక్క నిరుపేద గుడిసెలో చిక్కి శీర్ణమైపోయే శరీరంతోవున్ని తల్లి ప్రసవించింది, మానవుడు మళ్లీ పుట్టాడు, బలహీనమైన ఆ మాత శిశువును ఒడిలోకి తీసుకొని ఆతనికి పాలివ్వడానికి తపిస్తోంది. పుట్టినప్పటినుంచీ తల్లిబంధాల్ని త్రెంపాలని తపిస్తున్నాడు మానవుడు, ఇద్దరిదీ ఆవేదనే. ఒకరిబాధ ఒకరికి తెలీదు. ఆమెది తల్లిప్రేమ, ఆతనిది మాతృభక్తి ఆ ఇరువురి ఆవేదనలు ఈ ప్రపంచానికి తెలియవు. మాతృదేవిదాస్యాన్నీ, దీనత్వాన్నీ అప్పుడే గుర్తించాడా అన్నట్లు కాళ్లూ చేళ్లూబడుతూ కుమిలికుమిలి ఏడుస్తున్నాడు మానవుడు

శాజేపల్లిగూడెం సతీహితసమితివారు నిర్వహించే కారదాగ్రంథాలయ నూతన భవన ప్రారంభోత్సవ సందర్భపు చిత్రం. అప్పటిపభకు అధ్యక్షత వహించిన జేమగంటి పాపాయమ్మ, సమితి కార్యదర్శిని దాసోజీకరపు లక్ష్మీనరసమ్మ, కోశాధికారిణి కేతరి సావిత్రమ్మ ప్రభృతులు ఇందుకలరు

స్వర్ణవేది

అనగనగా ఒక వూళ్లో ఒక బ్రాహ్మణుడుచ్చాడు. అతడు చాలా బీదవాడు. డబ్బు సంపాదించటాని కత జెన్నోఉపాయాలు చేసి చూశాడు కాని ఒక్కటీ లాభించలేదు. చివరికి ఆత డేదో ఒక గ్రంథంలో చదివాడు, సముద్రం ఒడ్డున స్వర్ణవేది అనే ఒకరాయి దొరుకుతుందని, దానిని ఇనపపస్తువుగాని మరి ఏలోహ, ముక్కకుగాని ముట్టిస్తే అది బంగారమైపోతుందనీ ఆ గ్రంథంలో రాసి వుంది.

ఘన బ్రాహ్మణుడు స్వర్ణవేది ద్వారానైనా ధనవంతుడిని కావాలని ఆలోచించాడు, రోజా సముద్రతీరానికి వెళ్ళి స్వర్ణవేది కోసం వెదకటం మొదలుపెట్టాడు. మొదలో ఒకచిన్న ఇనపగొలుసును వేసుకుని సముద్రం ఒడ్డున కనిపించిన రాయినల్లా తీసుకొని గొలుసుకు తాకించేవాడు. ఏ రాతితోనైనా ఇనపగొలుసు బంగారపు గొలుసుగా మారితే అదే స్వర్ణవేది అని తెలుస్తుందనీ, అప్పుడు దానిని ఇంటికి తీసుకుపోయి దానితో ఎన్నోబంగారపు వస్తువులను తయారుచెయ్యవచ్చునని, అతని వుద్దేశ్యం.

పాపం ఆ బ్రాహ్మణుడు నెలలతరబడి సముద్ర తీరాన వెదికాడు. ఎన్నో మైళ్లు ప్రయాణం చేశాడు. ఎన్నో రాళ్లు ఇనపగొలుసుకు తాకించి చూచాడు. కాని అది బంగారం కాలేదు. చివ్వరి కతడు పిచ్చివా డయ్యాడు. ప్రపంచపు గొడవే అతని కక్కరలేదు. అతని దృష్టి, మనస్సు అంతా స్వర్ణవేది మీదనే. ఆకలిని, నిద్రనుగూడా



మరిచిపోయాడు. ప్రతి రాయినీ తియ్యటం, దాన్ని ఇనపగొలుసుకు తాకించటం, అది బంగారంగా మారిందో లేదో కూడా చూడకుండానే ఆ రాయిని మళ్లీపారెయ్యటం. మళ్లీ ఇంకోరాయితియ్యటం, గొలుసుకు తాకించి పారెయ్యటం—ఇదేవరస. ఇల్లా ఎన్నో సంవత్సరాలు గడిచాయి.

అతడి గుడ్డలు చిరిగిపోయాయి. జుట్టుజడలు కట్టింది. గడ్డం పెరిగింది. నడుంవంగి వళ్లు శుష్కించిపోయింది. అయినా అతడు తన ప్రయత్నాన్ని మానలేదు. అతడు తనుదేనికోసం వెతుకుతున్నాడో కూడా మరిచిపోయాడు. ప్రతి రాయినీ తీసి పారవెయ్యటమే అతని పని.

ఒకరోజున ఒకకుర్రాడు అతని వద్దకువచ్చి "ఏయ్, బూచాడా, నీమెళ్లో ఆ బంగారపు గొలుసు ఎక్కడిదీ?" అని అడిగాడు.

బ్రాహ్మణుడు ఉలిక్కిపడి మెడలో చూసుకున్నాడు. అతడు తన ఇనపగొలుసును చూసుకుని కొన్ని ఏళ్ళయింది. ఇప్పుడది నిజంగా బంగారంగా మారింది. అతడు నిర్ఘాంతపోయాడు. ఎవ్వడో, ఎక్కడో, అతడు తీసిన ఏరాయోదానిని బఱిగోరం చేసింది. అతడు దాన్ని చూసుకోకుండా రాయిని పారవేశాడు. ఆ రాయి నిజంగా స్వర్ణవేది అయివుండాలి. బ్రాహ్మణుడు నిట్టూర్పు విడిచి నిటారుగా నుంచుని వెనక్కి చూశాడు. అతడు తనపూరువదలి కొన్నివందలమైళ్ళు వచ్చాడు.

మళ్లీ యింకోక నిట్టూర్పువిడిచి, నుదుడిమీది చెమట తుడుచుకుని, బ్రాహ్మణుడు తను పారవేసిన స్వర్ణవేదిని వెదకటంకోసంవచ్చిన త్రోవనే పట్టాడు.

(టూకూరు కథ వినసరించి)

రు 7,000 వరకు అప్పులు

స్వంత పూచీమీద రు రు 7,000/ల వరకు అప్పులు యివ్వబడును సులభమైన వెనకరి వాయిదాల మీద తీర్చవచ్చును తాఖాదు యింగ్లీషులో వ్రాయవలెను. పో బా నెం 81. పూనా 1.

కేసరి త్రిరత్నాలు

★ ★ ★

లోధ్ర

గర్భాశయ రోగ నివారిణి

స్త్రీల వ్యాధు లన్నింటికి, హిస్టీరియా, తీళ్ళు నొప్పులు, నిద్ర లేకపోవడం, అజీర్ణం, మలబద్ధకం, దగ్గు, ఉబ్బసం, తలనొప్పి, నడుంనొప్పి మున్నగువాటికి శ్రీరామ రక్ష.

★

అమృత

రక్తాన్ని పరిశుభ్ర పరచగల

ది వ్యాధ్ర ధం

పాండువ్యాధి, అజీర్తి, మలబద్ధకం, బ్రెయిన్-ఫాగ్ అశక్తత, చెమట, జ్ఞాపక శక్తి విహీనత, మందబుద్ధి చర్మరోగాలకు ఇట్టే కుదురుస్తుంది.

★

అర్క

జ్వరరోగ నివారిణి

ఇన్ఫ్లుయెంజా, టైఫాయిడ్, మలేరియా మున్నగు అన్ని రకముల జ్వరములకు దివ్యౌషధం. ప్లీహం, లివర్ వ్యాధులకు కూడా శ్రీరామ రక్ష

★ ★ ★

కేటలాగు కొరకు వ్రాయండి

కేసరి కుటీరం

లిమిటెడ్

రాయపేట : : మద్రాసు 14.

Sparkling Teeth & Healthy Gums—

నీం టూత్ పేస్టు నుపయోగించి తళతళమెరిసే పళ్లను ఆరోగ్యవంతము. దృఢమునగు చిగుళ్లను కలిగి వుండండి

అడుగడుగునకు ఆరోగ్యవర్ధకమైన ఆరోగ్యవర్ధకమైన ఆయుర్వేదమూలికా ప్రయోగమును తయారుచేసిన అదర్శమైన దంతధావన ప్రక్రియ.

వేపపుల్లయొక్క క్రిమిసంహారక గుణములు దుర్వాసన పోగొట్టు గుణములు కలిగినది

A Calcutta Chemical Product

'మానవుడు జయించాడు మృత్యువునే జయించాను. వీచేతిలో వున్నది నాప్రాణం విలువైనమైన కష్టే అజీ పువ్వు నువ్వు దాన్నే పొందగలిగావు నాఆత్మ నా ప్రాణం-ఇవే నా జీవితపసుంనానికి పరిమళం అని పవిత్రమైన నా మాతృభూమి భారతవర్షంలో లీనమైనాయి. ఇక నన్ను నీవు జయించలేవు పుడమివున్నన్నాళ్ళూ నేవుండిపోతా' నంటూ మృత్యుదేవతకు నలుమూలలనుండీ మాటలు వినబడ్డాయి.

అవమానంతో కృంగిపోయాడు మృత్యువు మళ్ళీ మానవకోబరాన్ని 'ఉష్ణ' అని ఊదేశాడు. భస్మమైపోయింది ఆకోరమ క్రుటిలో. తనవిశాలమైన చేతులు చాచి ఆశ్రయానకుడికోసం భూమండిల మంతా గాలిస్తున్నాడు మృత్యువు రాత్రింబవళ్లు తపిస్తూ. సూర్యకాంతిస్తానా పట్టుగలజేవోకాని ఆతని ఆత్మను పట్టుకోలేడు మృత్యువు ఇంతకీ 'మానవుడు జయించాడు మృత్యువు ఇదీ శ్లాఘింపవలసిన విషయం.